క్లుప్తంగా

చెస్ ఫెస్టివల్ విజేతలకు సర్టిఫికెట్ల అందజేత


చెస్ పోటీల్లో సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు

ఏలూరు రూరల్: స్థానిక రామచంద్రరావుపేటలోని ఎస్ఎస్ఆర్కె కాంప్లెక్స్‌లో ఆదివారం చెస్ ఫెస్టివల్ చెస్ అసోసియేషన్ ఆఫ్ హేలాపురి ప్రెసిడెంట్ జి.యోహనాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లయన్స్ క్లబ్ హేలాపురి ఎలైట్, చెస్ అసోసియేషన్ ఆఫ్ హేలాపురి సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అండర్-15 విభాగంలో సీహెచ్ వివేక్ ప్రథమ స్థానం, జి.అభిషేక్ అబ్రహమ్ ద్వితీయ స్థానం, జి.అనురూప్‌మోషే మూడోస్థానం, టి.తన్మయ్‌సాయి నాలుగో స్థానం, ఎస్.నిత్యశ్రీ ఐదో సాధించారని వివరించారు. విజేతలకు సర్టిఫికెట్లు అందించారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు


వెంకటకృష్ణాపురంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు గోపి

ఉంగుటూరు: పేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందని వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షుడు గోపి అన్నారు. ఆయన ఆదివారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని కై కరం శివారు వెంకటకృష్ణాపురంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పుప్పాల గోపి మాట్లాడుతూ జగనన్నకు ఘన విజయం అందించి మరలా ముఖ్యమంత్రిని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఉంగుటూరు నియోజవర్గం ఎమ్మెల్యేగా వాసుబాబును గెలిపించాలని కోరారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఆయన ప్రచారం చేశారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మిశ్రీనివాస్, నాయకులు ఎలిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు పంతులు వెంకన్న బాబు, అనిల్‌కుమార్, నాయకులు సంపతి గణేష్ కుమార్, బలే ఏడుకొండలు, బలే పోతురాజు పాల్గొన్నారు.

నీతి కథలు నైతికతను పెంపొందిస్తాయి

భీమడోలు: నీతి కథలు విద్యార్థుల్లో నైతికతను పెంపొందిస్తాయని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ అన్నారు. భీమడోలు, పూళ్ల, గుండుగొలను శాఖా గ్రంథాలయాల్లో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.

జగనన్నకు అండగా నిలవాలి

ఏలూరు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని


4వ డివిజన్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆళ్ల నాని

ఏలూరు టౌన్: నియోజకవర్గంలోని ప్రజలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందించడంతో పాటు, నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో పని చేస్తున్నామనీ, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు వన్‌టౌన్‌లోని 4వ డివిజన్‌లో ఆదివారం కార్పొరేటర్ డింపుల్ జోబ్, పార్టీ నాయకులు రుషి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నాని తొలుత పార్టీ ముఖ్యనేతలు, అభిమానుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థానికంగా సమస్యలు, వాటి పరిష్కారానికి ఏవిధమైన చర్యలు తీసుకోవాలో నాయకులకు సూచించారు. పార్టీ ముఖ్యకార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక నేతలతో మమేకమవుతూ వారితో కొద్దిసేపు గడిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీరంతా పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ ఏలూరు నగరంలో ప్రతీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన కొద్ది కాలానికే కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిందనీ, అలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ సంక్షేమాన్ని వదిలిపెట్టకుండా ప్రజలను ఆదుకున్నామని గుర్తు చేశారు. కరోనా అనంతరం కేవలం రెండున్నరేళ్ల కాలంలోనే అనేక అభివృద్ధి పనులను చేశామని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు చేసే విమర్శల్లో అర్థం లేదన్నారు. 2014-2019 కాలంలో టీడీపీ ఏలూరులో చేసిన అభివృద్ధి ఏంటి? అని ప్రశ్నించారు. రాబోయే ఐదేళ్ల కాలంలో ఏలూరు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఇడా) చైర్మన్, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, క్లస్టర్-1 అధ్యక్షులు సుంకర చంద్రశేఖర్, క్లస్టర్-3 అధ్యక్షులు మంచెం మైబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మరియమాత వార్షికోత్సవం


చర్చి అభివృద్ధికి విరాళం అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

ఏలూరు రూరల్: మండలంలోని చాటపర్రులో మరియమాత ప్రార్థన మందిరం 21వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రార్థన మందిరంలో మరియమాతను దర్శించుకున్నారు. క్రైస్తవ సంఘీయులు ఆనందంగా జీవించాలని, అభివృద్ధి బాట పట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా చర్చి అభివృద్ధి కోసం రూ.50 వేలను నిర్వాహకులకు అందజేశారు. సర్పంచ్ గుడిపూడి రఘు, సంఘ పెద్దల పరివేక్షణలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్, డైరక్టర్ మండల కొండలరావు, ఘంటా ప్రసాద్, తేరా ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

6న మహిళా దినోత్సవ కార్యక్రమాలు

ఏలూరు(మెట్రో): ఏపీజేసి అమరావతి మహిళా విభాగం ఏలూరు జిల్లా పక్షాన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలను బుధవారం ఉదయం పది గంటలకు స్థానిక రెవెన్యూ భవనంలో నిర్వహిస్తామని ఏలూరు జిల్లా మహిళా విభాగం చైర్‌పర్సన్ ఆర్‌వీబీటీ సుందరి ఆదివారం విలేకరులకు తెలిపారు. ఆయా వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటలకు మహిళా ఉద్యోగులు అందరికీ ఆటల పాటల పోటీలు (క్యారమ్స్, చెస్, లేమేన్ - స్పూన్, సింగింగ్, డాన్స్, మ్యూసికల్ చైర్స్ - వక్తృత్వం పోటీలు నిర్వహించి సదరు పోటీలలో ఫస్ట్, సెకండ్, థర్డ్ ప్రైజ్ వచ్చిన వారికి బహుమతులు ఇస్తామని అన్నారు. ఏలూరు జిల్లాలోని మహిళా ఉద్యోగులు పోటీల్లో పాల్గొనాలని కోరారు. పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాలున ఏపీజేసీ నాయకులను సంప్రదించాలని సూచించారు.

హెల్మెట్ ధరించాలి

పెదపాడు: హెల్మెట్ ధరించకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పెదపాడు ఎస్సై శుభశేఖర్ తెలిపారు. పెదపాడు మండలంలోని కలపర్రు టోల్‌గేట్ వద్ద పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు హెల్మెట్‌ధారణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసు సిబ్బంది సూచించారు.

పోలియో రహిత సమాజానికి కృషి

మేయర్ షేక్ నూర్జహాన్


ఏలూరు వన్‌టౌన్‌లో పోలియో చుక్కలు వేస్తోన్న రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి


15 డివిజన్‌లో పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ రాము


చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు పాలిమేర హరికృష్ణ

ఏలూరు టౌన్: పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలనీ, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు రెండు పోలియో చుక్కలను వేయించాలని ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతోన్న తరుణంలో ఏలూరు తంగెళ్లమూడిలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో చిన్నారులకు పోలియో చుక్కల శిబిరాన్ని నగర మేయర్ నూర్జహాన్ ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో వచ్చిన చిన్నారులకు ఆమె రెండు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ మాట్లాడుతూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తోన్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. 0-5 ఏళ్ల లోపు చిన్నారులందరికీ తప్పకుండా రెండు పోలియో చుక్కలు వేయించడం మర్చిపోవద్దని హితవు పలికారు. ఏలూరు జిల్లాలో 1755 బూత్‌లు ఏర్పాటు చేశాల్ని తెలిపారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఎంహెచ్‌వో డాక్టర్ మాలతి, పార్టీ నగర మహిళా అధ్యక్షురాలు నున్న స్వాతిశ్రీదేవి, కార్పొరేటర్లు దేవరకొండ శ్రీనివాస్, అర్జి సత్యవతి, ఈదుపల్లి కళ్యాణి, స్థానిక నాయకులు పళ్ళ రమేష్, గవరపేట నాయుడు, పార్టీ నాయకులు ఉన్నారు.

వన్‌టౌన్‌లో

ఏలూరు వన్‌టౌన్ 7వ డివిజన్ ప్రాంతంలో కార్పొరేటర్ పిల్లంగోళ్ల శ్రీదేవి ఆధ్వర్యంలో చిన్నారులకు పోలియో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్‌పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేశారు. ఆ ప్రాంతంలోని తల్లిదండ్రులకు పోలియోతో కలిగే అనర్థాలను తెలియజేస్తూ పిల్లలకు పోలియో చుక్కలు వేయించేలా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియోను పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు పాలడుగు మురళీశ్యామ్ ఉన్నారు.

పోలియో తరిమికొట్టాలి

ఏలూరు రూరల్: పోలియో మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని ఏలూరు నగర కార్పొరేషన్ 15 డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల రాము అన్నారు. ఆదివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవ్యతేజ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలు కలిసికట్టుగా కృషి చేసి పోలియో బారి నుంచి చిన్నారులను కాపాడలన్నారు. కార్యక్రమంలో ఆశ వలంటీర్లు కేఎంకే కుమారి, కె.రమణ, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): చిన్నారులకు పోలియో మహమ్మారి సోకకుండా వైద్యుల సూచనలు, సలహాల మేరకు క్రమం తప్పకుండా పోలియో డ్రాప్స్ వేయించాలని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు, తెలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు సాధన సమితి జాతీయ కన్వీనర్ పాలిమేర హరికృష్ణ అన్నారు. స్థానిక 44 డివిజన్ సచివాలయంలో ఆదివారం ఉదయం హరికృష్ణ పోలియో నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన పల్స్ పోలియో క్యాంపులో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో సాంగా మధు, పరిసిపోగు బాలరాజు, చింతాటి వెంకీ పాల్గొన్నారు.

చదువుల విప్లవానికి నాంది

భీమడోలు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చదువుల విప్లవానికి నాంది పలికిందని, రాష్ట్రంలో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు గ్రామ పంచాయతీ కేటాయించిన స్థలంలో మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ, దాతల ఆర్థిక సహకారం రూ.30 లక్షలతో సుందరంగా నిర్మించిన మానవత మండల భవనాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.రామచంద్రారెడ్డితో కలిసి ఆయన జెండాను ఆవిష్కరించారు. 2023-24 జిల్లా, రీజయన్ డైరెక్టరీలను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి మండల అధ్యక్షుడు వట్టి సుగుణాకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ శాంతిరథాలను ఏర్పాటు చేసి పేదలకు సేవలందిస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కృషిని ప్రశంసించారు. మండలంలో 15 ఏళ్లుగా మానవత సేవలందిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు శాశ్వత భవనం లేదని, నా హయాంలో వారి విజ్ఞప్తి మేరకు సర్పంచ్ పాము సునీత స్థలం కేటాయించడం, అనతికాలంలో భవనాన్ని నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.రామచంద్రారెడ్డితో జిల్లా ప్రతినిధులు మొమెంటో అందించి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. భవన నిర్మాణానికి కృషి చేసిన సభ్యులు, దాతలు, ప్రజాప్రతినిధులను సన్మానించారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన


క్విజ్ పోటీలో విజేతలకు బహుమతులు అందిస్తున్న రామకోటి ప్రతినిధులు


కూచిపూడి నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక పేరయ్య కోనేరు ప్రాంగణంలో నగరానికి చెందిన శ్రీ రామకోటి విశ్వశాంతి సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 92వ శ్రీ రామకోటి మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విశ్వశాంతి సమాజం సభ్యులు మౌన ధ్యానం, భక్తి గీతాలాపన, హరేరామ సంకీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం 10 గంటలకు అనగాని శ్రీరామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు భారతం, రామాయణం అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు రామకోటి విశ్వశాంతి సమాజం ప్రతినిధులు బహుమతలు అందచేశారు. సాయంత్రం 5.30 గంటలకు నగరంలోని రాధాకృష్ణ పిరమిడ్ ధ్యాన మందిరం ప్రతినిధి రాధ జోస్యుల సీతమ్మవారి దివ్య చరితామృతం అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. రాత్రి 7 గంటలకు నగరానికి చెందిన నృత్యాంజలి కళానికేతన్ ఆధ్వర్యంలో నాట్యాచార్య గండికోట రాజేష్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులను విశేషంగా అలరించాయి. దివాకరుని శ్రీ వేంకటేశ్వర్లు, తుమ్మలపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ విశేష పూజలు నిర్వహించగా శ్రీ రామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ కుమార్ కార్యక్రమాలు పర్యవేక్షించారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	28
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	36
ఏలూరు - బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.30	43
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	16.00	--
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	21

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	12
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	14
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	09
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	22
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.00	4804	19
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	20
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	23

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	44	చిక్కుడు కాయలు	64
వంకాయలు (కాంతులు)	48	చామదుంపలు	60
వంకాయలు (తెలుపు)	--	ములక్కాడలు	05, 07, 10
బెండకాయలు	30	కంద	64
పచ్చిమిర్చి	34	బీట్‌రూట్	44
కాకర కాయలు	40-44	కీరా దోస	30
బీరకాయలు	28	ఫ్రెంచ్‌బీన్స్	74
కాలీఫ్లవర్	30	అల్లం	120
క్యాబేజీ	26	కొత్తిమీర (కట్ట)	18
క్యారెట్	36-44	పాలకూర	10
దొండకాయలు	28	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	24-28	గోంగూర	08
గోరుచిక్కుడు	34	పుదీనా	05
దోసకాయలు	24	బఠాణి	--
ఆనబకాయ (1)	20	క్యాప్సికమ్	74
పొట్లకాయ(1)	15-20	చిలకడదుంప	30

ప్రజా సంక్షేమమే లక్ష్యం


ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ కమ్యూనిటీ హాలు శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆళ్ల నాని

ఏలూరు టౌన్: రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి అనేక పథకాలతో పేదవర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని, ఏలూరు నియోజకవర్గంలోనూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటామని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు వన్‌టౌన్ మాదేపల్లి ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 ప్రాంతంలో పలు సామాజిక వర్గాలకు చెందిన వెల్ఫేర్ అసోసియేషన్లు, సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్స్ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే నాని శంకుస్థాపనలు చేశారు. చెంచుల సామాజికవర్గం కమ్యూనిటీ హాల్ భవనం నిర్మాణం, ఏలూరు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఏలూరు భవన నిర్మాణ కార్మికుల సంఘానికి సంబంధించి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. శ్రీవైష్ణవ్ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం పూర్తికాగా, ఏలూరు మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, క్లస్టర్-1 అధ్యక్షులు సుంకర చంద్రశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే నాని చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ ప్రజాహితమే తమ అజెండా అనీ, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనతోపాటు సమాజంలో నిరాదరణకు గురైన వర్గాల అభ్యున్నతికి పాటుపడతామని చెప్పారు. నియోజకవర్గంలో ఆయా సామాజికవర్గాలకు సంబంధించి 21 కమ్యూనిటీ హాల్స్‌కు స్థలాలను కేటాయించామని ఎమ్మెల్యే నాని గుర్తు చేశారు. కార్యక్రమాల్లో నగర డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, క్లస్టర్-3 అధ్యక్షులు మంచెం మైబాబు, బీసీ సెల్ నగర అధ్యక్షులు లక్కోజు రాజగోపాలచారి పాల్గొన్నారు.

యువత సమాజ సేవలో పాల్గొనాలి


వాకర్స్ క్లబ్ సభ్యుల పాదయాత్ర ప్రారంభిస్తున్న వైఎస్సార్ సీపీ నేత పుప్పాల చినబాబు

గణపవరం: యువత సమాజ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వైఎస్సార్ సీపీ గణపవరం మండల బాధ్యుడు, ఎమ్మెల్యే వాసుబాబు సోద రుడు పుప్పాల చినబాబు అన్నారు. గణపవరం వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో యువతలో చైతన్యం పేరిట నిర్వహించిన పాదయాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. గణపవరం ఎస్సై వెంకటేశ్వరరావు, సంకు కొండలరావునాయుడు, తన్నీడి వాసు పాల్గొన్నారు.

అభివృద్ధిలో దాతల సహకారం కీలకం

పెదవేగి : గ్రామాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో కీలకమని జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ , ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం కవ్వకుంటలో ఆదివారం మోండలీజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ క్యాడ్‌బరీ సంస్థ రూ.23 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థల దాత పానుగంటి నరేష్, క్యాడ్‌బరీ సంస్థ మేనేజర్ రాజేష్ రామచంద్రన్ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరితో కలిసి ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి లక్ష్మీపురం గ్రామానికి చెందిన పానుగంటి గోపాలరావు, కుమారుడు రాఘవరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు నరేష్ అంగన్‌వాడీ కేంద్ర నిర్మాణానికి 3 సెంట్ల స్థలాన్ని దానం చేయడం అభినందనీయమన్నారు. ఆ స్థలంలో క్యాడ్‌బరీ సంస్థ అంగన్‌వాడీ కేంద్రాన్ని రూ.23 లక్షలతో నిర్మించడం అభినందనీయమన్నారు. దాతలను జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యేలు దుశ్శాలువాతో సత్కరించారు. ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గ ప్రసాద్, జెడ్పీ వైస్‌చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీపీ తాతా రమ్య, సర్పంచ్ మద్దాల వాణి, సీడీపీఓ విజయలక్ష్మీ, క్యాడ్‌బరీ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ ఎ రవీంద్రరావు, కోఆర్డినేటర్ చల్లూరి బాబు, అయాన్‌బాబు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
ఏలూరు
99122 20559
95055 08399
96408 32693
Office mail : tpgadvt@gmail.com